# ‘గిరిధారి’.. సొంతింటికి రహదారి

**కిస్మత్‌పూర్‌లో ‘విల్లా ఓనెక్స్’ ప్రాజెక్ట్‌కు శ్రీకారం • గిరిధారి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ ఇంద్రసేనా రెడ్డి**



ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన తర్వాత కేవలం 90 రోజుల్లోనే పూర్తిగా విక్రయించి నిర్మాణ రంగంలో ఉత్సాహాన్ని నింపిన గిరిధారి కన్‌స్ట్రక్షన్స్ మరో ఆధునిక ప్రాజెక్టుతో నగరవాసుల ముందుకొచ్చింది. కాలుష్యానికి దూరంగా.. ఆరోగ్యానికి దగ్గరగా అంతర్జాతీయ సౌకర్యాలను కల్పించే విధంగా విల్లాల నిర్మాణాలను చేపడుతున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ‘సాక్షి రియల్టీ’తో చెప్పారు. ప్రాజెక్ట్ పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే..

- ఇంటికి రాగానే ప్రకృతి ఒడిలో సేద తీరేలా ఇంటి నిర్మాణం ఉంటే ఎవరికైనా హాయిగా ఉంటుంది. అచ్చం ఇలాంటి నిర్మాణాలకే ప్రాధాన్యమిస్తూ కిస్మత్‌పూర్‌లో 4.5 ఎకరాల విస్తీర్ణంలో ‘విల్లా ఓనెక్స్’ ఆధునిక విల్లా ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టాం. మొత్తం విల్లాల సంఖ్య 44. విల్లా పూర్తి విస్తీర్ణం 240 చదరపు గజాలు. బిల్టప్ ఏరియా 3 వేల చ. అ. ధరను రూ. కోటి ఐదపై లక్షలుగా నిర్ణయించాం.
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన క్లబ్ హౌస్, అన్ని విల్లాల్లో ఏసీల ఏర్పాటు, ప్రతీ ఇంటికి వాటర్ బాడీ, ప్రత్యేకించి విల్లా పైన సీటెడ్ ఐ ల్యాండ్ (చుట్టూ నీరు, మధ్యలో కూర్చునే సదుపాయం), పుల్లీ లోడెడ్ టాయిలెట్స్, హోం థియేటర్, బార్, జిమ్, స్విమ్మింగ్ పూల్, వంటి అన్ని రకాల ఆధునిక సౌకర్యాలను కల్పిస్తున్నాం.



- వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో కిస్మత్‌పూర్ ఒకటి. చేరువలో ఐటీ కంపెనీలు, ఆసుపత్రులు, ప్రముఖ విద్యాలయాలు, హిమాయత్ సాగర్, జెస్ట్‌ప్రైస్ వాల్‌మార్ట్ వంటి వాటితో వీకెండ్ స్పాట్‌గా ఉండటంతో ఈ ప్రాంతంలో నివాసం ఉండేందుకు నగరవాసులు ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే సహజమైన వాతావరణంలో నివసించేలా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం.
- అప్పా జంక్షన్ ప్రాంతంలో 8.5 ఎకరాల విస్తీర్ణంలో ‘ఎగ్జిక్యూటివ్ పార్క్’ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం. ఇందులోని మొత్తం ఫ్లాట్ల సంఖ్య 518. ఫేజ్–1లో భాగంగా ఇప్పటికే 320 ఫ్లాట్లను విక్రయించాం. ఫేజ్–2 కింద ఉగాది రోజు మరో 200 ఫ్లాట్ల నిర్మాణ పనులను ప్రారంభించాం. ఫ్లాట్ల విస్తీర్ణం 1,250 చ.అ. నుంచి 1,800 చ.అ. మధ్య ఉంటుంది. ఇక ధర విషయానికొస్తే చదరపు అడుగుకు రూ. 2,850 లుగా నిర్ణయించాం. నగరవాసుల సొంతింటి కలను నిజం చేసేందుకు ఈ ప్రాజెక్ట్‌లో ‘ప్రి–ఈఎంఐ’ ఆఫర్‌ను కూడా అందిస్తున్నాం.
- బండ్లగూడలోని ‘ఐ సోలా’ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన 90 రోజుల్లోనే పూర్తిగా విక్రయించాం. ఇది చాలు ఆధునిక సౌకర్యాలు, అందుబాటు ధరల్లో ఉన్న ఇళ్ల కొనుగోలుకు నగరవాసులు ఆసక్తి చూపిస్తారని చెప్పడానికి. దీంతో నిర్మాణ రంగంలో ఉత్సాహం నిండుకుంది. ఇందులోని మొత్తం ఫ్లాట్ల సంఖ్య 100.